

పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-కాట్రేనికోన

పల్లంకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఒ దుర్గారావు దొర మంగళవారం సందర్శించారు. పల్స్ పోలియో కార్యక్రమం పనితీరు ను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మ సమేధ్యం పంచాయతీ పరిధిలో మగసాని తిప్ప గ్రామాన్ని సందర్శించి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పల్స్ పోలియో చుక్కలు ఎంత వరకూ వేశారనే విషయాన్ని పరిశీలించారు. అనంతరం బలుసు తిప్ప గ్రామం ను సందర్శించి కొన్ని గృహాలను పరిశీలించారు. అనంతరం పల్లంకుర్రు పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలించారు. కేంద్ర పథకాలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరో వైద్య బృందం ముల్లేటి మొగ కొత్తపాలెం, గాజింగి తిప్ప తదితర ప్రాంతాలలో పల్స్ పోలియో చుక్కలు వేసిన పనితీరు పరిశీలించారు. మొత్తం 99 శాతం పూర్తి చేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలోపల్లంకుర్రు పిహెచ్‌సి డాక్టర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఫ్లయింగ్ డ్రోన్స్ వినియోగం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
- ఎరువుల పిచికారీ కోసం 21 ఫ్లయింగ్ డ్రోన్స్ ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం

ఎరువులు, పురుగు మందుల పిచికారీ కొరకు ఫ్లయింగ్ డ్రోన్స్ వినియోగించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోనసీమ రైతులకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు అల్లవరం మండలం దేవగుప్తం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారు సమకూర్చిన 21 ఫ్లయింగ్ డ్రోన్స్‌ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ రంగంలో పెట్టుబడి తగ్గించాలని ఆలోచించిన విధంగానే వ్యోమిక్ డ్రోన్స్ వ్యవసాయ కిశాన్ తయారీలో రైతు సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని దక్షిణ భారత దేశంలో టాప్ వన్ ఫ్లయింగ్ సర్వీసెస్ కంపెనీగా నిలిచిందని అన్నారు. దేవగుప్తం పిఎసిఎస్ ఆస్తిగా సుమారు రూ.2 కోట్లు విలువతో 21 డ్రోన్స్ కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. ఒక్కొక్కటి డ్రోన్ 6 నుంచి 8 నిమిషాల్లో ఒక ఎకరానికి స్ప్రేయింగ్ ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టుగా కొనుగోలు చేసిన ఈ డ్రోన్స్ అద్దె ప్రాతిపదికన రైతులకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మాన్యువల్ గా మామూలు స్ప్రేర్స్ ద్వారా ఒక్కొక్క ఎకరానికి రూ.వెయ్యి పిచికారీ ఖర్చుగా రైతులకు అయ్యేదని, ఈ డ్రోన్ టెక్నాలజీ తో ప్రస్తుతం ఎకరాకు రూ.300తో పిచికారీ పూర్తవుతోందన్నారు, ప్రస్తుతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీల సంఖ్య, మానవ వనరుల కొరత నేపథ్యంలో ఈ యొక్క సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆయన సూచించారు. రైతులు గ్రూపుగా ఏర్పడి రూ.10 లక్షలు విలువ చేసే ఈ యొక్క డ్రోనును కొనుగోలు చేయవచ్చునని దీనిలో ఒక రూ.లక్ష గ్రూపు వాటాగా రూ.నాలుగు లక్షలు సబ్సిడీ రూపంలోనూ రూ.5 లక్షలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రుణంగాను అందిస్తుందన్నారు. ఈ రుణాన్ని ఏడు సంవత్సరాల కాల పరిమితిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ డ్రోన్ ద్వారా(1) నానో ఎరువులు అయిన యూరియా డిఎపి, మరియు (2)క్రిమిసంహారక మందులు సమపాళ్లలో తక్కువ కాలవ్యవధిలో తక్కువ ఖర్చుతో పిచికారీ చేస్తూ సకాలంలో క్రిమి కీటకాల వ్యాప్తిని అరికడుతూ పంటలను క్రిమి కీటకాలు భారి నుంచి కాపాడుకోవచ్చునన్నారు వ్యోమిక్ కంపెనీవారు ఏడు సంవత్సరాల పాటు ఉచిత సర్వీసింగ్ కూడా అందిస్తారని ఆయన తెలిపారు. ఫామ్ మెకానైజేషన్ రంగంలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని ఈ యొక్క విధానాన్ని కోనసీమ జిల్లా వ్యాప్తం గా అందుబాటులో తెచ్చేందుకు యోచన చేస్తామన్నారు. ఈ డ్రోన్ ఎంతో సమర్థవంతంగా తక్కువ సమయంలో ఒక పద్ధతి ప్రకారం పిచికారీ చేస్తుందన్నారు.

రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక డ్రోన్ ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేసిందని ప్రస్తుత పరిస్థితులలో మానవ వనరుల కొరత మరియు మానవ వనరుల ఖరీదు దష్ట్యా ఈ యొక్క టెక్నాలజీతో రైతాంగానికి అన్ని విధాలుగా మేలు చేకూరుతుందన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యన్నారు మధ్యప్రదేశ్లో ఈ టెక్నాల జీ అందుబాటులో తేవడం జరిగిం దని సమయం సొమ్ములు ఆదా అవడంతోపాటు తక్కువ పెట్టుబడి తో మంచి దిగుబడులను సాధించ వచ్చున్నారు. మాన్యువల్ విధానంలో ఒక ఎకరాకు పిచికారీకి 150 నుంచి 200 లీటర్లు నీరు అవసరం ఉంటుం దని ఈ డ్రోన్ సహాయంతో 10 లీటర్ల నీటితో ఎకరాకు స్ప్రేయింగ్ పూర్తి చేయవచ్చునన్నారు ఒక రోజులో 40 ఎకరాల్లో పిచికారీ ఈ డ్రోన్ సహాయంతో పూర్తి చేయవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, వైసిపి రైతు విభాగపు కార్యదర్శి కె.త్రినాథ్ రెడ్డి, రైతులు వెంకటేశ్వరరావు ప్రభాకర్‌రావు వ్యోమిక్ కంపెనీ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లయింగ్ డ్రోన్స్ పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోలింగ్‌పై మాస్టర్ ట్రెయినీలకు అవగాహన

ప్రజాశకి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లా స్థాయిలో అసెంబ్లీ స్థాయి 57 మంది మాస్టర్ ట్రయినీలకు పోలింగ్ విధానం పై జిల్లా రెవెన్యూ అధి కారి ఎం వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల విధుల్లో పాల్గొనడం కేవలం పౌర విధి మాత్ర మే కాదని ప్రజాస్వామ్యానికి సంరక్ష కులుగా ఉండేందుకు ఇదొక చక్కటి అవకాశమని అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనీలకు సూచించారు. అంకితభావంతో పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తూ ప్రతి ఓటు మన ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క బలానికి చేకూర్చే విధంగా ప్రిసైడింగ్ అధికారి పనిచేయాలన్నారు. విఒ హ్యాండ్ బుక్ చెక్ లిస్ట్ చదివి ప్రక్రియను అనుసరిం చాలన్నారు. ఖచ్చితంగా మార్గద ర్శకాలను అనుసరించి ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పని చేయాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అనుసరించాలన్నారు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి పోలింగ్ కు ముం దుగా తపాలా బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తార న్నారు. కంట్రోల్ యూనిట్‌లోని పింక్ పేపర్ సీల్ చెక్కుచెదరకుండా ఉందో లేదో కూడా తనిఖీ చేయాలన్నారు కంట్రోల్ యూనిట్ లో ఇన్‌స్టాల్ చేయబడిన బ్యాటరీ పూర్తిగా పని చేస్తుందో లేదో తనిఖీ చేయాలన్నా రు. తనిఖీ చేసిన తర్వాత, పవర్ స్విచ్ తప్పనిసరిగా 'ఆఫ్' స్థానంలో ఉంచాలన్నారు. సంతకం పెట్టలేని ఓటరు బొటన వేలి ముద్రలు వేయించాలన్నారు. పోలింగ్ కేంద్రానికిచేరుకోవడం రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు పోలింగ్ సిబ్బంది పోలింగ్‌కు ఒక రోజు ముందు పోలింగ్ స్టేషన్‌లో ఉండా లన్నారు. ఆర్‌డిఎ పథక సంచాలకులు వి శివశంకర్ ప్రసాద్ వచ్చే సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధి కారులు సన్నద్ధం కావాలన్నారు. మాస్టర్ ట్రయినీలు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సమీక్ష

మండపేట స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో మండపేట ఓటర్ నమోదు అధికారి డివిఎస్.ఎల్లారావు సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ వారంలో జరిగిన ఓటర్ల నమోదు, సవరణ, అధికారులకు ఎన్నికలపై శిక్షణ, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం కౌంటింగ్ ప్రక్రియపై వారితో చర్చించారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ ఎన్నికల విధానంపై చర్చించి వారికి ఎన్నికల బాధ్యతలు, విధులు తెలియపరిచారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బి.రాము, తహశీల్దార్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో పోలీసు కవాతు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో పోలీస్ కవాతు మంగళవారం నిర్వహించారు. ఈ కవాతును ఉన్నతాధికారులు జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డులో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ ఎఫ్), స్థానిక పోలీసులు కవాతు జరిపారు. జిల్లా ఎస్పీ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రామకష్ణ రామచంద్రపురం సిఐలు అఖిల్ జామ, శ్రీధర్ కుమార్, సిఐఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్ శర్మ, ఎస్‌ఐలు హరికోట శాస్త్రి, నాంచారయ్య, పరదేశి, చైతన్య కుమార్, మున్సిపల్ కమిషనర్ బి రాము తదితరులు పాల్గొన్నారు.



కవాతును ప్రారంభిస్తున్న ఉన్నతాధికారులు

'పాలవెల్లువ' నిర్వహణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

బిటెక్ ఫుడ్ టెక్నాలజీ లేదా బిటెక్ డయిరీ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థులు జగనన్న పాల వెల్లువ కార్యక్రమ నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ నెల ఏడో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ నందు గల వికాసా కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపికైన అభ్యర్థులు కోనసీమ జిల్లా పరిధి లోని అమూల్ సంస్థ ద్వారా నిర్వహించబడే జగనన్న పాల వెల్లువ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు నిర్వహణలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు ఇంటర్వ్యూలకు మీ యొక్క బయోడేటా విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్ లతో హాజరు కావాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



కేతా వారి వీధిలో రోడ్డు దుస్థితి

భూమి పూజ చేశారు.. రోడ్డు నిర్మాణం మరిచారు..

ప్రజాశక్తి -మామిడికుదురు

బి.దొడ్డవరంలో కేతా వారి వీధి సిసి రోడ్డు నిర్మాణానికి 2020 సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు రూ.5లక్షలు మంజూరయ్యాయి. తొలిసారిగా ఎంఎల్‌ఎ చిట్టి బాబు భూమి పూజ చేశారు. భూమి పూజ చేసి నాలుగేళ్లు కావసున్నా రోడ్డు పనులు జరగలేదని అధికార పార్టీ సర్పంచ్ చెల్లు బోయిన రామ శివ సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బొంతు వారి గ్రూపు లో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని పంచాయతీ తీర్మానం పంపడం జరిగింది. అన్ని గ్రామాలకు ఇటీ వల ఉపాధి హామీ నిధులు కేటాయించారని బి.దొడ్డవరానికి నిధులు కేటాయింపు పై వివక్ష చూపారని సర్పంచ్‌తో పాటు వైసిపి శ్రేణులు విమర్శిస్తున్నారు. ఇప్పటికయినా ఎంఎల్‌ఎ, మరియు ఇన్‌ఛార్జి దృష్టి సారించి నిధులు మంజూరు చేసి తొలి సారి భూమి పూజ చేచిన రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నారు.

'దేశంశెట్టి'కి ఘన సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమితులైన మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణను మంగళవారం భీమనపల్లిలోని ఆయన స్వగృహం వద్ద టిడిపి పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణకు దుశ్శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి టిడిపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. దేశంశెట్టి ని సత్కరించిన వారిలో సర్పంచ్ లు చిక్కం పెద్దబాబు, నల్లా బాపండి, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, నాయకులు లంకే భీమరాజు, అల్లాడి సోంబాబు, మల్లుల పోలయ్య, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, చిక్కం పెద్దబ్బులు, గొలకోటి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

ఎపిసిసి అధికార ప్రతినిధిగా సురేష్ బాబు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎపిసిసి అధికార ప్రతినిధిగా సరిపల్లి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి మంగళవారం సురేష్ బాబుకు నియామక ఉత్తర్వులు అందాయి.ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల, సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్ర రాజు, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు,ఎఐసిసి సభ్యులు చీకట్ల అబ్బాయి తదితరులకు సురేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తాన న్నారు. సురేష్ బాబు నియా మకం పట్ల కాం గ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు పోలిశెట్టి హరిబాబు, పార్టీకి చెందిన దోనిపాటి విజయలక్ష్మి, జోగి అర్జునరావు, నిమ్మ కాయల నాగేంద్రప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు, దామిశెట్టి జయ, చీకట్ల శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



గెడ్డం సురేష్ బాబు

పాలనకు సచివాలయ వ్యవస్థ తలమానికం

ఉభయగోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి

ప్రజాశక్తి-మామిడికుదురు

గ్రామీణ ప్రాంతాలలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలులో సచివాల వ్యవస్థ ప్రభుత్వ పాలనకు తలమానికంగా నిలిచిందని ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి శివారు చాకలిపాలెం ష్ణ బాలాజీ ఫంక్షన్ హాలు నందు మంగళవారం నియోజకవర్గ వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రస్తుత ఎంఎల్‌ఎ చిట్టిబాబుకు సిఎం జగన్ వద్ద మంచి పేరు ఉందని కలిసినప్పుడల్లా చిట్టి అన్నా అని ఆప్యాయంగా పిలుస్తారన్నారు. రెండు సార్లు పోటీ చేసే అవకాశం వైసిపి కల్పించిందని కొత్త వారికి అవకాశం కల్పించాలని లక్ష్యంతో అభ్యర్థిని మార్చవలసి వచ్చిందన్నారు. భవిష్యత్తులో చిట్టి బాబుకు సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. జెడ్‌పి ఛైర్మన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సౌమ్యులు రాజకీయాలలో తక్కువగా ఉన్నారని వారు రాజకీయాల్లో ప్రవేశిస్తే సమాజంలో మార్పు వస్తుందన్నారు. మరో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఎపి ప్రజలకు సాధికారత కల్పించడం దగ్గర నుంచి విద్యను విప్లవాత్మకంగా మార్చడం, కోవిడ్ సమయంలో ఛాంపియన్‌గా పోరాడటమే కాకుండా పేదల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచి ఆదర్శమైన పాలన అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనురాధ, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఎంఎల్‌సిలు కుడు పూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, ఎంపిపిలు డి.వెంకటేశ్వరరావు, కుసుమ వనజకుమారి, జెడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, కె.అంజిబాబు గన్నవరపు శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, కొమ్ముల రాము, కుడుపూడి జిజ్జి, విత్తనాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వాడ్రేవుపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ 2 పరీక్షలు మంగళవారం మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. డాక్టర్ మోక గణపతి రావు జూనియర్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 277 మందికి 259 మంది హాజరు కాగా 18 గురు గైర్హాజయ్యారు. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 234 మందికి 224 మంది హాజరు కాగా పది మంది గైర్హాజయ్యారు. తారా కళాశాల్లో 184 మందికి 174 మంది హాజరయ్యారు కాగా పది గైర్హార్రయ్యారు. మొత్తం 695 మందికి 657 మంది పరీక్షలకు హాజరు కాగా 38 మంది గైర్హాజ య్యారని కస్టోడియన్ డి విజయ్ కుమార్ తెలిపారు. **మండపేట** రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షకు 128 మంది హాజరు కావలసి ఉండగా 124 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డివివిఎన్‌ఆర్.రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ ప్రచారం'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎ.వేమవరంప్పాడులో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం పార్టీ అధ్యక్షులు రాయుడు వెంకట రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు కామన ప్రభాకర రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఎవరికిచ్చినా వారి విజయానికి కృషి చేసి పార్టీ ని గెలిపించుకునేందుకు కార్య కర్తలు కష్టపడాలని పిలుపు నిచ్చారు. సమావేశం అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి, పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు, పిసిసి జనరల్ సెక్రటరీలు మాచవరపు శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిని, అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

రాష్ట్ర సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టిన వైసిపి ప్రభుత్వానికి త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలంతా బుద్ధి చెప్పాలని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు పిలుపు నిచ్చారు. నగరంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎపి సెక్రటేరియట్ ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కు తాకట్టు పెట్టి ప్రభుత్వం రుణం పొందటం అనేది చాలా దుర్మార్గమైన ఆలోచన అన్నారు. మాజీ సిఎం చంద్రబాబు ఎపిని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చేస్తుండటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.

'జయహో బిసి' సభకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-రాజోలు

మంగళగిరిలో మంగళవారం జరిగిన 'జయహెూ బిసి' సభకు రాజోలు నియోజకవర్గం నుంచి టిడిపి నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గం నలుమూలల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు మంగళగిరి తరలివెళ్లారు. 'జయహో బిసి' అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మండల టిడిపి మాజీ అధ్యక్షులు అనుచూరి పురుషోత్తం, టిడిపి బిసి నాయకులు పెచ్చెట్టి జగదీష్, మానుకొండ ప్రసాద్, అంతర్వేదిపాలెం పుల్లయ్య, కట్టా సూరిబాబు తదితరులు సభకు తరలివెళ్లారు.


కార్టూ'నిజం'



12న 'ఇండియా కూటమి' సభ

ప్రజాశక్తి-రాజోలు

ఇండియా కూటమి మార్చి 12న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆకూటమి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఇండియా కూటమి నాయకులు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 2024 ఎన్నికలలో కేంద్రంలో నరేంద్ర మోడీ నీ గద్దె దింపి ఇండియా కూటమికి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రద్దు చేసిన ఎస్‌సి, ఎస్‌టి పథకాలను, తాపీ మేస్త్రీల సంక్షేమ బోర్డులు పునరుద్ధరించాలన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ఎవిఆర్ కంపెనీ కబంధ హస్తాల నుంచి కాపాడాలని, దేవాదాయ ధర్మాదాయ రైతులకు ఈ భూముల నుంచి ఆదాయం లేనందున శిస్తులను రద్దు చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి ఈ కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు, సిపిఐ జిల్లా ఇంచార్జ్ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రరాజు గోపాలకష్ణం రాజు, కాకర రాజ్ కుమార్ కాంగ్రెస్,డ రైతు సంఘం రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన కేశవ శెట్టి, సిపిఐ నాయకులు జంపన ప్రసాదరావు, నల్లి బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ద్వారపూడిలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మంగళవారం ప్రారంభించారు. జగనన్న హౌసింగ్ కాలనీలో రూ.2.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉప కేంద్రం, జగనన్న కాలనీలో రూ.43.60 లక్షలతో సచివాలయ భవనం, రూ.17.50 లక్షలు ఎన్‌ఆర్‌ఎస్ నిధులతో వెల్నెస్ సెంటర్, రూ.23.94 లక్షలు ఎన్‌ఆర్‌ఎస్ నిధులుతో రైతు భరోసా కేంద్రంను ఆయన ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉపసర్పంచ్ తులా శేషారావు, ఎంపిపి ఉండమట్ల వాసు, ఇఒపిఆర్‌డి అయిదం రాజు, పంచాయతీ కార్యదర్శి ఆకుల వివి.రమణ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట

డిప్యూటీ తహశీల్దార్‌గా అశోక్ ప్రసాద్

ప్రజాశక్తి-మండపేట

మండపేట డిప్యూటీ తహశీల్దార్‌గా పి.అశోక్ ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఈయన అయినవిల్లి నుంచి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న పద్మ రావులపాలెం బదిలీపై వెళ్ళారు. అలాగే రీ సర్వే డీటీగా ఎన్.శ్రీనివాసరావు కొత్తపేట నుంచి బదిలీపై వచ్చారు. వీరికి విఆర్‌ఒ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బలుసు రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

తూతూ మంత్రంగా పంచాయతీ సమావేశాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

తోటపేట గ్రామపంచాయతీ సమావేశాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని సమావేశాలు వార్డు సభ్యుడు ఇళ్ల సూరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ముగ్గురు మించి వార్డు సభ్యులు హాజరు కావడం లేదన్నారు. కోరం లేకుండా సమావేశాలు జరగటం ఏమిటన్నారు. ఇప్పటికే రెండుసార్లు సమావేశాలకు సభ్యులు లేక వాయిదా పడ్డాయని సభ్యుల ఇంటికెళ్లి సంతకాలు చేయిస్తూ తీర్మానాలు రాస్తున్నారని ఆయన 'ప్రజాశక్తి'కి తెలిపారు. పంచాయతీ పరిధిలో గత మూడేళ్లుగా వచ్చిన ఆదాయం కూడా గ్రామ కార్యదర్శి భాస్కర్ లక్ష్మి చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయతీ సమావేశాలకు తమకు సమాచారం కూడా ఇవ్వడం లేదని గ్రామ ఎంపిటిసి సభ్యులు అల్లం నాగ సంధ్య ఈ సందర్భంగా తెలిపారు. పంచాయతీలో జరిగే కార్యక్రమాలకు కూడా ఎంపిటిసిని పిలవడం లేదని అసలు ఏం జరుగు తుందో తెలియకుండా రహస్యంగా ఉంచడం ఏమిటని ఆమె ప్రశ్నిస్తుంచారు. పంచాయతీ అధికారులు పంచాయతీకి మంజూరైన నిధులు వివరాలను ఖర్చులను వార్డు సభ్యులందరికీ తెలియజేయాలని వారు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో రథోత్సవం కార్యక్రమం సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయానందం మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పొత్తులపై కొనసాగుతున్న అనిశ్చితి

అయోమయంలో టిడిపి, జనసేన శ్రేణులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికలకు ఏర్పాటు చేసుకుంటున్న పొత్తులు క్షేత్రస్థాయిలో కొనసాగటం ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా టిడిపి, జనసేన పార్టీలు పొత్తుతో ఎన్నికలకు సిద్ధం అవుతున్నా నాయకుల్లో అనిశ్చితి కొనసాగుతోంది. రెండు పార్టీలకు చెందిన నాయకులు పగలు కలిసి తిరిగి ప్రచారాలు కొనసాగిస్తున్న రాత్రికి మాత్రం ఎవరికి వారు సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో టిడిపికా జనసేనకా టిక్కెట్ అనే సందిగ్ధం ఇంకా కొనసాగుతోంది. రెండు పార్టీల నుంచి సుమారు పదిమంది టిక్కెట్ ఆశించడంతో కార్యకర్తలు ఎవరు కూడా ప్రయాణం చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. 2019లో ఇక్కడ టిడిపి ఓటమి పాలైనప్పటినుండి ఇక్కడ ఇన్చార్జిగా కొనసాగుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం తో పాటు, డాక్టర్ కాదా వెంకటరమణ, పప్పుల మసేను వెంకన్న అలియాస్ రేవు శ్రీను, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, మేడిశెట్టి శేషారావు, వాసంశెట్టి సుభాష్, రాయపరెడ్డి రాజా, పెంకే సాంబశివరావు సీటు ఆశిస్తుండగా, జనసేన పార్టీ నుండి పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబులు ఆశిస్తున్నారు. అయితే ఇరు పార్టీల ఒప్పందం ప్రకారం సమావేశాలకు, భవిష్యత్తు గ్యారెంటీ గ్రామ పర్యటనలకు అందరూ కలిసి తిరగడం విస్తృతస్థాయి సమావేశాల్లో అందరూ కలిసి పాల్గొంటున్నారు. అయితే పార్టీ పొత్తుల ప్రకారం కలిస్తే తిరుగుతున్న సీట్ల కోసం ఎవరు ప్రయత్నాలు నీరులా అంతర్గతంగా పైరవీలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమలాపురం నుంచి వచ్చిన వాసంశెట్టి సుభాష్ ఇక్కడ టిడిపి సీటు ఖరారు అయిందన్న వార్తలు రాగానే టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన విస్తతస్థాయి సమావేశం లో విభేదాలు భగ్గుమన్నాయి. ఫ్లెక్సీలను ప్లకార్డులను కుర్చీలను కార్యకర్తలు తగలబెట్టారు. స్థానికేతర్లకు సీటు ఇస్తే తాము పనిచేయమని స్థానికులకే సీటు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. మరోవైపు ఆర్థిక దన్ను బలంగా ఉన్న సుభాష్ ద్వితీయ శ్రేణి నాయకులతో టచ్ లో ఉంటూ తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. సీటు తనకే నంటూ ధీమా వ్యక్తం చేస్తుండగా, అధిష్టానం సైతం అతనికే సీటు కేటాయిస్తారంటూ సోషల్ మీడియాలోనూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంకో అడుగు ముందుకు వేసిన వాసంశెట్టి సుభాష్ పట్టణంలో తనకు వ్యతిరేకత లేదని దళితులంతా తన వైపే ఉన్నారంటూ ప్రకటనలు ఇప్పించటం తో అటు నాయకులు ఇటు దళితులు విస్తు పోతున్నారు. కనీసం ఈ నియోజకవర్గంలో ఎవరికీ పరిచయమే లేని వాసంశెట్టి సుభాష్ దళితులంతా తన వెంటే ఉంటారు ప్రచారాలు చేయటంపై జనం ఆశ్చర్యానికి గురవుతున్నారు. మరోవైపు టిడిపిలో ఉన్న దళితులంతా సుభాష్ పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. డాక్టర్ బిఆర్.కోనసీమ అంబేద్కర్ జిల్లా పేర్లు పెట్టడం కుదరదు అంటూ ఆందోళన సాగించటం, మరోవైపు దళిత మంత్రి పినిపే విశ్వరూప్. ఇంటిన తగల బెట్టడంలో ప్రధాన నిందితునిగా ఉండటంతో అతని రాకను టిడిపిలో ఉన్న దళితులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే రామచంద్రపురంలో టిక్కెట్ ఎవరికి కేటాయి స్తున్నారన్న దానిపై అధిష్టానం ఇంకా ప్రకటన చేయకపోవడంతో నాయకుల్లోనూ కార్యకర్తలను అనిశ్చితి కొనసాగుతోంది. ఇక ఆయా నాయకులు అనుచరుగాను ఎవరు కూడా తిరగాలో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. మరోవైపు పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఒత్తులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలు ప్రశ్నార్థకంగా మారాయి. జనసేన పార్టీకి టిక్కెట్ లభిస్తే నియోజకవర్గం లో బలమైన కాపు వర్గం పూర్తిగా సహకారం అందిస్తుందని, అదే బిసిలకు టిక్కెట్ కేటాయిస్తే శెట్టిబలిజలకు సపోర్టు బాగుంటుందని, దీంతో కాపులు కాస్త వెనకడుగు వేస్తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అదేవిధంగా టిడిపి టిక్కెట్ బిసిలకు కేటాయిస్తే బలియంగా ఉన్న శెట్టిబలిజలు కలిసి కట్టుగా పనిచేస్తారని టిడిపి టిక్కెట్ కాపులకు కేటాయిస్తే శెట్టిబలిజలు అంతగా సహకరించరని అంచ నాలు ఉన్నాయి. ఈ నెల 9న చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇక్కడ రాజకీయ పైరవీలకు తెలపడుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అప్పటివరకు ఆయా పార్టీల అభిమా నులను కార్యకర్తలను అయోమయ పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది. ఇప్పటికే తీవ్ర ఆలస్యమైన సీట్ల పంచాయతీ త్వరగా ముగింపు పలకాలని ఆయా పార్టీల కార్యకర్తల కోరుతున్నారు.


వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం టిక్కెట్ ఆశిస్తున్న టిడిపి, జనసేన పార్టీ నాయకులు (ఫైల్)

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పరిధిలోని వడ్డివారిపేట వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పల్లంకుర్రు గ్రామానికి చెందిన కన్నిడి లక్ష్మణ్ అతని స్నేహితుడు సూర్యతేజతో కలిసి కెటిఎమ్ మోటార్ సైకిల్ పై బలుసుతిప్ప నుండి పల్లంకుర్రు వైపు వస్తుండగా, ఎదురుగా వస్తున్న స్థానిక ఆర్.ఎం.పి వైద్యుడు మట్ట సిద్ధార్థ గౌతమ్ మోటార్ వాహనాన్ని ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలియచేసారు. కె.టి.ఎమ్ బైకు నడుపుతున్న లక్ష్మణుకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన అమలాపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు. అలాగే తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి సిద్ధార్థ గౌతమ్ అతని భార్యను స్థానికులు కాట్రేనికోన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు అమలాపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అతని పరిస్థితి విషమించడంతో కాకినాడ జి.జి.హెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ గౌతమ్ మంగళవారం తుదిశ్వాస విడిచినట్లు బంధువులు తెలిపారు. ఆయన భార్య పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం. గాయపడిన సూర్యతేజ పరిస్థితి మెరుగైనట్లు వైద్యులు తెలియజేశారు.

మద్యం సీసాలు అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవరాయుడు పాలెం పంచాయతీ పరిధి, గుబ్బలవారిపాలెంకు చెందిన శీలం వెంకన్న మద్యంసీసాలు అమ్ముతుండగా మంగళవారం పట్టుకుని అరెస్ట్ చేసినట్లు కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు.అతని వద్ద నుండి రెండు బీరు సీసాలు, నాలుగు విస్కీ సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎస్ఐ టి.కృష్ణ సాయి ఉన్నారు.

100 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాత పెద్దాపురంలో ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో 100 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో నిందితులు కోమలి రాజు, కోమలి యేసురత్నం లను అరెస్టు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. నాటు సారా కొందరు సరఫరా చేస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా తయారీ, అమ్మడం, రవాణా చేసే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

70 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు చేపట్టిన దాడుల్లో 70 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు ఎస్ఇబి సిఐ ఎల్.చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం..ఏలేశ్వరం శివారు అప్పన్నపాలెంలో 50 లీటర్ల సారాతో వ్యక్తిని, వొమ్మంగి గ్రామంలో 20 లీటర్ల సారాతో మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే అప్పన్నపాలెంలో సారా తయారీకై నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ప్రత్తిపాడు ఎస్ ఐ ఎం.ఆశాలత, సిబ్బంది వెంకన్న దొర, కృష్ణ అర్జున రావు, దొరబాబు, రాజు, రాంబాబు, సలాం పాల్గొన్నారు.

తూనికల కొలతల అధికారుల దాడులు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో తూనికల కొలతల అధికారులు పలు దుకాణాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. తూకాలు వేసి బారువు మిషన్లు సక్రమంగా ఉన్నాయో లేదో సరి చూసి దుకాణదారులకు జరిమానాలు విధించారు. అలాగే ఆ తూకాలకు సీల్ వేశారు. ఈ దాడుల్లో పెద్దాపురం తునికల కొలతల అధికారులు పాల్గొన్నారు.

యువకుని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం తాండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆక్వా చెరువుల వద్ద ఒడిశాకు చెందిన సందీప్(23) అనే యువకుని మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పప్పుల రామకృష్ణారావు అనే ఆక్వా రైతు చెరువుల వద్ద పనిచేయడానికి ఒడిశా నుంచి ఈ కార్మికుడు వలస వచ్చినట్టు తెలిపారు. ఇంటికి వెళ్తాను అని చెప్పి గత నెల 29 నుంచి యువకుడు కనబడడంలేదన్నారు. మంగళవారం యువకుని మృతదేహం కనిపించడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బాధ్యులపై చర్యలకు డిమాండ్

ఒడిశా వలస కార్మికుని మృతిపై విచారణ చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. గత నెల 29 నుంచి ఒడిశా యువకుడు కనపడకపోవడంతో చెరువుల యజమాని ఇప్పటికే పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చి ఉండాల్సిందని, ఎందుకు ఫిర్యాదు ఇవ్వలేదనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

అంబాజీపేట ఎంపిడిఒ ఎవరో !

ప్రజాశక్తి-అంబాజీపేట



అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం

అంబాజీపేట ఎంపిడిఒ ఎవరో తెలియక వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ఏప్రిల్ 1వతేదీ 2023న డి.శ్రీనివాస్ ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించి రాజమ హేంద్ర వరం రూరల్‌కి ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె. సత్యనారాయణ మూర్తి ఎంపిడిఒగా బాధ్యతలు తీసుకొని అక్కడ నుంచి డిప్యూటేషన్ పై 19.6.2023న అంబాజీపేట ఇన్చార్జ్ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల బదిలీల నేపథ్యంలో ఆయన కూడా బదిలీపై వెళ్లిపోయారు. ఆసమయంలో సీనియర్ అసిస్టెంట్ కూడా పదవీ విరమణ చేయడంతో ఖాళీగా ఉండిపోయింది. నిత్యం వివిధ పనులపై వచ్చే ప్రజా ప్రతినిధులు,నాయకులు, సచివాలయ సిబ్బంది రెగ్యులర్ ఎంపిడిఒ లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఇఒపిఆర్‌డి బి.మమత ఇన్‌చార్జి ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్నారు. నేటికీ కలెక్టరేట్ లో ఎంపిడిఒగా డి.శ్రీనివాస్ పేరు కొనసాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో పూర్తిస్థాయి ఎంపిడిఒ ని నియమించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.


ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న పాపారావు

ఆలయ నిర్మాణానికి రూ.3లక్షల విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

ఆలమూరులో యాదవుల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీకష్ణుని ఆలయ నిర్మాణానికి పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, దాత వంటిపల్లి పాపారావు రూ.3 లక్షలు విరాళాన్ని యాదవుల సంఘ పెద్దలకు మంగళవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి అవ్వాలని ఆకాంక్షించారు. పాపారావుని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు కలిసి సన్మానించారు.

నేడు డిగ్రీ కళాశాల్లో గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట


దాతల సహకారంతో నిర్మించిన గ్రంథాలయం

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో నేడు గ్రంథాలయం ప్రారంభం కానుంది. విద్యార్థుల సౌకర్యార్థం ప్రముఖ విద్యాదాత పారిశ్రామికవేత్త మాధవీ ఎడిబుల్ అయిల్స్ అధినేత వేగుళ్ళ చైతన్యబాబు సుమారు రూ.30 లక్షల సొంత నిధులతో నిర్మించిన వేగుళ్ళ సూర్యారావు నూతన గ్రంథాలయం భవనాన్ని బుధవారం ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు తెలిపారు.


పేరూరులో నూతన భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పార్లమెంట్ సభ్యులు, ప్యానల్ స్పీకర్ ఫ్లోర్ లీడర్ లోక్ సభ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ పరిధిలోని పేరూరు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నరేగా వ్యవసాయ వైద్య ఆరోగ్యశాఖ నిధులైన రూ. 88.34 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, వైయస్సార్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ మూడు భవనాలను నిర్మించేందుకు స్థలాన్ని ఉచితంగా అందించిన ఎంపిపి భాగ్యలక్ష్మిని పార్లమెంట్ సభ్యులు ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, రాజోలు ఎంఎల్ఎ రాపాక ప్రసాదరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డి.డోలామణి రుద్ర, ఎంపీపీ కుడిపూడి భాగ్య లక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర-పడమర ఖండ్రిక లో ఉయ్యాల జంపాల క్షేత్రం వద్ద అన్నపూర్ణ సమేత త్రయంబకేశ్వర స్వామి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు .ఈ సందర్భంగా ఆలయం వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది విద్యుద్దీపాలతో అలంకరించారు. వేద పండితులు కొమాళ్ళ పల్లి సత్యనారాయణ మూర్తి సిద్ధాంతి (సత్తిపండు) ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. కాశీ నుండి తెచ్చిన బియ్యంతో ఆల యం వద్ద శివరాత్రి రోజున అన్నసమారాధనకు సన్నాహాలు చేస్తున్నారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాబోయే సాధారణ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. మధుసూదన్ తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆర్ ఒ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 268 పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. వీటిలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లోని గోగుల్లంక, మాగసాని తిప్ప, హోప్ ఐలాండ్ వంటి సమస్యాత్మక గ్రామాలను పరిశీలించామన్నారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈవీఎం లను భద్రపరిచామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత డాక్టర్ ఎంజీఆర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఓటింగ్‌పై నియోజకవర్గంలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలై నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బ్యాలెట్ పేపర్‌ను ఇవిఎంలో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముందు వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఇవిఎంలతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో 268 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఓటింగ్ కోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం 120 శాతం ఈవీఎం, 130 శాతం వివి ప్యాడ్స్ అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1o5 పద్ధతిలో ఆరుగురు సిబ్బందిని నియమిస్తామన్నారు. వీరిలో బూత్ కు సచివాలయ సిబ్బంది ఒకరు ఉంటారని, పిఒ, ఎపిఒ మరియు నలుగురు ఒపిలు ఉంటారన్నారు. ఓటర్లు నామినేషన్ ప్రక్రియకు పది రోజులు ముందు వరకు యాప్ లో ఓట్లు నమోదు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి సువిధ యాప్ అలాగే ఎన్నికల సందర్భంగా జరిగే అక్రమాలకు సంబంధించి సి విజిల్ వంటి యాప్ లను ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందన్నారు. వీటి పై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఎఆర్ఒ మరియు తహశీల్దార్ శ్రీను నాయక్ లు పాల్గొన్నారు.


మురమళ్లలో ఎన్నిక ప్రచారం నిర్వహిస్తున్న దాట్ల సుబ్బరాజు

దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ముమ్మిడివరం నియోజకవర్గం టి.డి.పి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మంగళవారం మురమళ్ళ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా దాట్ల సుబ్బరాజు దంపతులు వీరేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య కుటుంబాలవారు వీరిని ఘనంగా సత్కరించినారు. ముమ్మిడివరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల నుండి ముఖ్యమైన నాయకులు తరలివచ్చారు. అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.వ ఖ్యమైన ప్రదేశాల్లో చైతన్య రథంపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, టి.డి.పి మండల పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంఠేశ్వర రావు, మాజీ ఎంపిపి దాసరి జగదీశ్వరి, సాగిరాజు సూరిబాబురాజు, బీర సత్యకుమారి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

100 కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలం కడలి గ్రామంలో ఉన్న అంబేద్కర్ అభ్యుదయ సంఘానికి జిడబ్ల్యూసి గ్రూప్ మిరాకిల్ మినిస్ట్రీస్ అధినేత ఈద శ్రవణ్ కుమార్, సంధ్య దంపతులు వంద కుర్చీలను బహుకరించారు. వీటిని గ్రామ సర్పంచ్ చొప్పల గుణనాథ్ ఆధ్వర్యంలో అభ్యుదయ సంఘ వ్యవస్థాపకులు యల్లమెల్లిఅనంద్ రాజు చేతుల మీదుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త వైసిపి సీనియర్ నాయకులు కుంచే రమణారావు, పిఏసీఎస్ అధ్యక్షులు తోట సురేష్, పాస్టర్ జేపన్యాకొండలరావు, మహేష్, మోహన్, బొడ్డపల్లి రవి,వడ్డి అరుణ్, తాడి మురళీ, కడలి అభ్యుదయ సంఘ సభ్యులు, కడలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాపాకలో పల్స్ పోలియో

ప్రజాశక్తి - సీతానగరం

పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు ఐదేళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్లు చైతన్య, ఎస్.రాజు అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు వారు తెలిపారు. పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా ప్రతి ఏడాదీ ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేస్తున్నారని చెప్పారు. నిండు జీవితానికి రెండు చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పలివెల చిన్నారి, ఆశా వర్కర్లు పెనుబోయిన వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌ను తక్షణమే నియమించాలి

ప్రజాశక్తి - యానాం

యానాం సబ్ రిజిస్ట్రార్‌ను తక్షణమే నియమించాలని పలువురు ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామిని కోరారు. యానాం రిటైర్డ్ పరిపాలనాధికారి దవుళూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, అన్నా డిఎంకె పార్టీ యానాం కార్యదర్శి మంచాల సత్య సాయికుమార్, కామిశెట్టి నాయుడు, తదితరులు మంగళవారం పరిపాలనాధికారిని కలిసి సబ్ రిజిస్ట్రార్ లేకపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సబ్ రిజిస్ట్రార్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.